

జాబ్‌మేళాను సద్వినియోగం
# చేసుకోవాలి

ఆదిభట్ల, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) సంస్థ ఆధ్వర్యంలో మార్చి 1న నిర్వహించే మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ నాయకుడు, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తనయుడు అభిషేక్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేళాకు 18కి పైగా కంపెనీలు వస్తున్నాయని, సుమారు 4 వేల మందికి పైగా ఉద్యోగాలు కల్పించనున్నాయన్నారు. టెన్త్ నుంచి బీటెక్, ఎంబీఏ, ఐటీ, ఐటీఐ, పోస్ట్ గ్రాడ్యుయేట్ తదితర కోర్సులు చదివిన విద్యార్థులు హాజరుకావొచ్చని పేర్కొన్నారు. యువతీ యువకుల వయసు 18 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలన్నారు. ఉదయం 10 గంటలకు బొంగ్లూర్ సమీపంలోని ప్రమిద కన్వెన్షన్‌కు చేరుకొని పేరు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. లేదా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు.

**జిల్లాలో నేడు**

### కొత్తపేటకు విశారదన్ మహారాజ్ రాక

చౌదరిగూడ, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): కేశంపేట మండల పరిధిలోని కొత్తపేటలో భారత రాజ్యాంగ స్థూపం ఆవిష్కరణ కార్యక్రమానికి ధర్మసమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు విశారదన్ మహారాజ్ రానున్నట్లు కొందుర్గు ధర్మసమాజ్ పార్టీ మండలాధ్యక్షుడు డప్పు రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. మాదిగ జాగృతి సంఘం, ధర్మసమాజ్ పార్టీల ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు.

### చేవెళ్లలో జిల్లా అదనపు కోర్టు ప్రారంభం

చేవెళ్ల, ఫిబ్రవరి 27 ( ఆంధ్రజ్యోతి) : చేవెళ్లలోని మున్సిఫ్ కోర్టు ఆవరణలో నూతనంగా నిర్మించిన జిల్లా అదనపు సెషన్స్ జడ్జి కోర్టును శుక్రవారం ప్రారంభించనున్నట్లు చేవెళ్ల బార్ అసోషియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. కోర్టు కొత్త భవనాన్ని తెలంగాణరాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి. సామ్‌కోసి వర్చువల్‌గా ప్రారంభిస్తారని చెప్పారు. ప్రారంభోత్సవ కార్యక్రమం సాయంత్రం 5.15 గంటలకు ఉంటుందన్నారు. న్యాయవాదులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.

నులిపురుగుల నివారణకు ప్రతీ ఏడాది ఒకటి నుంచి 19 ఏళ్ల వయసు ఉన్న వారికి అల్బెండజోల్ మాత్రలను ప్రభుత్వం పంపిణీ చేస్తుంది. కానీ ఈ ఏడాది వీటి అందజేతలో తీవ్ర జాప్యం జరుగుతోంది. మాత్రలు నాణ్యతగా లేవనే కారణంతో కార్యక్రమాన్ని వాయిదా వేశారు. ఈ నెల 10న ట్యాబ్లెట్లు పంపిణీ చేయాల్సి ఉండగా 15రోజులు దాటినా మళ్లీ ఎప్పుడు పంపిణీ చేస్తారనే దానిపై స్పష్టత లేదు.



# అల్బెండజోల్.. ఆలస్యమేనా?

- వాయిదా వేశారు.. మళ్లీ ఎప్పుడో?
- 10వ తేదీన అందించాలని ఏర్పాట్లు
- అనివార్య కారణాలతో నిలుపుదల
- రోజులు దాటినా స్పష్టత కరువు
- జిల్లాలో 8,60,696 పిల్లల గుర్తింపు

## మాత్రల పంపిణీలో జాప్యం

మండలాలు: 27, పీహెచ్‌సీలు: 28
పట్టణ ఆరోగ్య కేంద్రాలు : 25
బస్తీ దవాఖానాలు : 70
పల్లె దవాఖానాలు : 122
సీహెచ్‌సీలు : 09
అంగన్‌వాడీ కేంద్రాలు : 1,600
1-19 వయస్సు గల విద్యార్థులు : 8,60,696
కావాల్సిన మాత్రలు 15 లక్షలు




రంగారెడ్డి అర్బన్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి) : జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఈనెల 10న చేపట్టాల్సిన అల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం వాయిదా పడింది. ఏటా రాష్ట్ర ప్రభుత్వం 1-19 ఏళ్లలోపు పిల్లలకు ఈ మాత్రలు పంపిణీ చేస్తోంది. ప్రతీసారి మాదిరిగా ఈ ఏడాది ఫిబ్రవరి 10న పిల్లలకు ట్యాబ్లెట్లు అందించాలని వైద్యఆరోగ్యశాఖ నిర్ణయించింది. ఏఎన్‌ఎంలు, ఇతర వైద్య సిబ్బందికి శిక్షణ కూడా ఇచ్చారు. ఆ తర్వాత అనివార్య కారణాలతో కార్యక్రమాన్ని వాయిదా వేశారు. పిల్లలకు పంపిణీ చేయాల్సిన మాత్రలు నాణ్యతగా లేకపోవడమే ఇందుకు

మిగతా 8వ పేజీలో...

**మాత్రలు రాగానే..**



అల్బెండజోల్ మాత్రలు టెస్టులో ఫెయిల్ కావడంతో ప్రభుత్వం వాటిని వెనక్కి పంపించింది. దీంతో ఈనెల 10న నిర్వహించాల్సిన అల్బెండజోల్ మాత్రల పంపిణీ వాయిదా పడింది. వైద్య సిబ్బందికి శిక్షణ ఇచ్చాం. ఎన్ని మాత్రలు కావాలనేదానిపై ప్రభుత్వానికి నివేదించాం. సుమారు 15 లక్షల వరకు మాత్రలు అవసరం కానున్నాయి. మార్చి 10లోగా అల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించేలా ప్రభుత్వం ఆలోచిస్తుంది. మాత్రలు రాగానే పంపిణీ చేస్తాం.

- వెంకటేశ్వరరావు, జిల్లా వైద్యాధికారి

వృద్ధులకు, దివ్యాంగులకు
# ఉపకరణాల పంపిణీ

- మార్చి 4 నుంచి 6వ తేదీ వరకు ప్రత్యేక శిబిరాలు
- కలెక్టర్ నారాయణరెడ్డి

రంగారెడ్డి అర్బన్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి) : ఆర్టిఫిషియల్ లింబ్ మానుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సహకారంతో వయోవృద్ధులు, దివ్యాంగులకు ఉపకరణాలు అందజేయనున్నట్లు కలెక్టర్ సి. నారాయణరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వయోవృద్ధులకు చేతికర్రలు, వాకర్స్, వినికిడి యంత్రాలు, దివ్యాంగులకు చార్జింగ్ బ్యాటరీతో నడిచే ట్రైసైకిల్, కాలిపర్స్, కృత్రిమ కాళ్లు పంపిణీ చేయనున్నట్లు వివరించారు. ఇందుకోసం జిల్లాలో ఈనెల 4 నుంచి 6వ తేదీ వరకు ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ శిబిరాల ద్వారా అర్హులను గుర్తించి వారికి అవసరమైన ఉపకరణాలను అందించనున్నట్లు తెలిపారు. 40 శాతం వికలత్వం ఉన్నవారు ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుందన్నారు. సంరక్షకుడి సంవత్సర ఆదాయం రూ.2.70 లక్షల కంటే తక్కువగా ఉన్నట్లు ధ్రువీకరణ పత్రం అందించాలన్నారు. లబ్ధిదారుడి ఆధార్ కార్డు, యూడీఐడీ (యూనిక్ డిసబిలిటీ ఐడెంటిటీ) కార్డు ఉండాలని తెలిపారు. చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి మార్చి 3వ తేదీన చేవెళ్ల అట్లాస్ మినీ హాల్, సరూర్‌నగర్‌కు సంబంధించి మార్చి 5వ తేదీన డీడీఆర్‌సీలో, మార్చి 6వ తేదీన శంషాబాద్ మహిళా మండలి కమ్యూనిటీ హాల్‌లో ఉపకరణాల అందజేత కార్యక్రమం ఉంటుందని, అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు.



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్

రంజాన్ మాసంలో
# ఇబ్బందులు ఉండొద్దు

- అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్

రంగారెడ్డి అర్బన్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి) : రంజాన్ మాసంలో ముస్లింలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతులు కల్పించాలని, ముఖ్యంగా ఇఫ్తార్ విందు సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ ఆదేశించారు. రానున్న రంజాన్‌ను పురస్కరించుకుని గురువారం కలెక్టరేట్‌లో వివిధ శాఖల సీనియర్ అధికారులు, ముస్లిం మత పెద్దలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రంజాన్ మాసంలో విద్యుత్, నీరు, పారిశుధ్యం, భద్రత, ఆరోగ్యం తదితర వాటిపై ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి నవీన్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు
**అండగా ఉంటాం**
ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి
8



# కల్యాణం.. కమనీయం

- కనుల పండువగా శివపార్వతుల పరిణయం


మహేశ్వరంలో శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

మహేశ్వరం, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి) : మహాశివరాత్రి ఉత్సవాల నేపథ్యంలో మహేశ్వరం శ్రీశివగంగ రాజరాజేశ్వరాలయంలో గురువారం రాత్రి శివపార్వతుల కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఈ వేడుకకు జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ తీగల అనితాహరినాథ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్ తోపాటు భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. ఆలయ కమిటీ చైర్మన్ అల్లెకుమార్ దంపతులు ఉత్సవ విగ్రహాలను గ్రామంలోని పుర వీధుల్లో ఊరేగించి ఆలయ ప్రాంగణంలోని కల్యాణ మండపం వద్దకు తీసుకొచ్చారు. అనంతరం భక్తులు ఆలయంలో స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రుద్రహోమం, కుంకుమార్చన, మంగళహారతి, సహస్రనామార్చన పూజలు నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి టి.వీరేందర్‌గౌడ్, కూనయాదయ్య, కాకిఈశ్వర్‌ముదిరాజ్, నిమ్మగూడెం సుధీర్‌గౌడ్, పోతర్లసుదర్శన్‌యాదవ్, మునగపాటి నవీన్, కాకి కుమార్, ఎం. రాకేష్, సాయులు, శ్రీశైలం, నరేష్, తిరుపతయ్య, సువర్ణ, పూర్ణచంద్రారెడ్డి, ఆనందం, సూర్యనారాయణరెడ్డి, జంగయ్య, భిక్షపతి, సత్యనారాయణ, కె. చందు, యాదయ్యగౌడ్, మల్లేష్, మైసయ్య, శ్రీకాంత్, మురళీకృష్ణ, వీరేశం తదితరులు పాల్గొన్నారు.


రథోత్సవంలో భక్తులు

# మైసిగండిలో ఆధ్యాత్మిక శోభ

- వైభవంగా శివపార్వతుల కల్యాణం
- అట్టహాసంగా రథోత్సవం

కడ్తాల్/ఆమనగల్లు, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): కడ్తాల మండలం మైసిగండి శివరామాలయం ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం రాత్రి శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. అలాగే గురువారం చక్రతీర్థం, పూర్ణాహుతి, మహాహారతి కార్యక్రమాలు చేపట్టారు. తెల్లవారుజామున రథోత్సవాన్ని నిర్వహించారు. అదేవిధంగా కడ్తాల శివాలయంలో స్వామివారి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఆమనగల్లు మండలం అయ్యసాగర్ దేవాలయంలో శివపార్వతుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ఆలయఫౌండర్ ట్రస్టీ రామావత్ సిరోలిపంతూ, ఈవో స్నేహలత, అర్చకులు భానుప్రకాశ్, దత్తుశర్మ, అమూల్యపతి, నాగేంద్రశర్మ, సంతోష్ శర్మ, యాదగిరి, వెంకటరమణ, ఆనంద్, ఆర్.పిజ్యోతి అరుణ్, భాస్కర్ వాగ్దేవి, బత్తిని శ్రీనివాస్‌రెడ్డి సునీత, కాటం స్వరూప, యాట గీతనర్సింహ్మా, ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, భాస్కర్‌రెడ్డి, భట్టు నర్సిరెడ్డి, పంచాక్షరి మల్లప్ప, కర్నాకర్‌రెడ్డి, వైద్యనాథ్ పాల్గొన్నారు.

# వ్యవసాయంతో గ్రామీణాభివృద్ధి

- రైతుల్లో చైతన్యం తీసుకురావాలి
- కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్‌చాన్స్‌లర్ రాజిరెడ్డి



మాట్లాడుతున్న రాజిరెడ్డి, పక్కన బక్కని నర్సింహులు

షాద్‌నగర్ అర్బన్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): ఆధునిక వ్యవసాయం చేపట్టి ఆర్థికాభివృద్ధిని సాధించేలా రైతుల్లో చైతన్యం తీసుకువస్తేనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ డాక్టర్ డి.రాజిరెడ్డి అన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహిస్తూ పల్లె ప్రాంతాల్లో ప్రగతిని సాధించాలనే లక్ష్యంతో ఫరూఖ్‌నగర్ మండలంలోని ఎలికట్ట గ్రామ శివారులో ఏర్పాటు చేసిన శ్రీ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా రెండు కోట్ల ఎకరాల్లో వ్యవసాయ పంటలు, 12 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగుచేయబడ్డాయని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు, రియల్ ఎస్టేట్ ప్రభావం, కూలీల కొరతతో వ్యవసాయ సాగుబడి రోజురోజుకూ తగ్గిపోతుందన్నారు. వ్యవసాయ ఉత్పత్తులు తగ్గితే కల్తీ ఆహార పదార్థాలు పెరిగి మానవ జీవనానికి అవరోధంగా మారుతుందని వివరించారు. ఇలా జరగకుండా ఆధునిక వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించి అధిక దిగుబడులు సాధించేలా చేయాలని కోరారు. వ్యవసాయ గట్లపై, బంజరు భూముల్లో అటవీ ఫలవృక్షాలను పెంచేలా చొరవ చూపిస్తే సమాజానికి రసాయనిక అవశేషాలు లేని ఫలాలను అందించవచ్చన్నారు. మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు మాట్లాడుతూ ప్రతీ రైతు గోవులను పోషిస్తూ సేంద్రియ వ్యవసాయం వైపు రావాలని కోరారు. గోవులుంటేనే వ్యవసాయ ఉత్పత్తులు పెరిగి, రైతు ఆర్థికాభివృద్ధి సాధిస్తాడని అభిప్రాయపడ్డారు. వ్యవసాయ భూములను పరిరక్షిస్తూ, పశుసంపదను పెంచుతూ, పల్లెలు ప్రగతి వైపు పయనించేలా శ్రీ ఫౌండేషన్ కృషి చేయాలని బక్కని నర్సింహులు కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఫౌండేషన్ ప్రతినిధులు డాక్టర్ బి. శ్రీనివాస్‌రావు, డాక్టర్ బి. శ్రీనివాసులు, డాక్టర్ రవికుమార్, డాక్టర్ బి. మహేశ్వరి, బి. వాణిరమ, కె. అశోక్‌బాబు, మాజీ ఎంపీపీ బెంది శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ పద్మయ్య పాల్గొన్నారు.

# హైకోర్టు ఆదేశాలు బేఖాతర్

రామేశ్వరం ఆలయ పరిసరాల్లో కొనసాగుతున్న కల్లు విక్రయాలు


నిల్వ ఉంచిన కల్లు పెట్టెలు

షాద్‌నగర్‌రూరల్, ఫిబ్రవరి27(ఆంధ్రజ్యోతి): ఫరూఖ్‌నగర మండలం రామేశ్వరం గ్రామశివారులోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో కల్లు, మాంసం విక్రయాలు జరపొద్దని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయినా కోర్టు ఆదేశాలను బేఖాతర్ చేయకుండా మహాశివరాత్రి పర్వదినం రోజు ఆలయ సమీపంలో కల్లు విక్రయాలు జోరుగా సాగాయి. ఆలయ భూముల్లో ఉండే తండాలోని ఓ ఇంట్లు గుట్టుచప్పుడు కాకుండా కల్లు విక్రయించారు. ఆలయం ఎదుట ఉన్న గంగాధర్‌పల్లి రోడ్డులో బుధవారం ఉదయం రెండు చికెన్ దుకాణాలు ఏర్పాటు చేయగా.. పోలీసులు వాటిని తొలగింపజేశారు. చివరకు గంగాదర్‌పల్లి శివారులో చికెన్ దుకాణాలు పెట్టి విక్రయించారు. అక్కడికి వెళ్లి కొనుగోలు చేసిన భక్తులు ఆలయ పరిసరాల్లో వండుకున్నారు. ఇలా శివాలయం సమీపంలో మాంసం, కల్లు విక్రయాలు జరపడంపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు హైకోర్టు ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



**కేబుల్ చోరీ.. నలుగురి రిమాండ్**
పరారీలో మరో ముగ్గురు
రూ.20లక్షలు, ఐదు సెల్‌ఫోన్లు స్వాధీనం
7

## రేపటి నుంచి అభయాంజనేయ స్వామి జాతర

కొడంగల్, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): సంగాయిపల్లిలో శ్రీ అభయాంజనేయస్వామి జాతరను శనివారం నుంచి రెండు రోజులు నిర్వహిస్తామని ఆలయ కమిటీ నిర్వాహకులు గురువారం తెలిపారు. మార్చి 1న పంచామృతాభిషేకం, సింధూర లేపనం, 2న పెరుగు బసంతం, భజన ఉంటాయని తెలిపారు.













# స్వలాభం కోసం పనిచేసిన బీఆర్ఎస్


సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే శంకర్

నందిగామ, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): గత బీఆర్ఎస్ ప్రభుత్వం స్వలాభం కోసమే పనిచేసిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తోందని, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం బుగ్గోనిగూడ, బండోనిగూడ, చేగూర్, వెంకమ్మగూడ, మామిడిపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే, మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగ నర్సింలు, ఇతర నాయకులతో కలసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. బుగ్గోనిగూడలో మహిళా సమాఖ్య భవనం, వెంకమ్మగూడలో పంచాయతీ భవనం, బండోనిగూడ, చేగూర్, మామిడిపల్లిల్లో సీసీ రోడ్లు, డ్రైనేజి పనులకు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులకు వారి స్వలాభాలు తప్ప ప్రజాప్రయోజనాలను పట్టించుకోలేదని, పదేండ్లలో కొన్ని గ్రామాల్లో తట్టెడు మట్టి పనైనా చేయించలేదని ఆరోపించారు. మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి బండోనిగూడశివారు మద్దూరు వద్ద సకల హంగులతో ఫాంహౌజ్ కట్టుకున్నాడని, అయన ఫాంహౌజ్ వరకు రోడ్డు వేయించుకున్నారని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సహకారంతో మాజీ మంత్రి తన ఫాంహౌజ్‌కు చేగూర్, బుగ్గోనిగూడల నుంచి వేలాది ట్రిప్పుల మట్టిని తరలించాడన్నారు. అనంతరం నందిగామలో నిర్మిస్తున్న బస్‌స్టాండ్‌ను ఎమ్మెల్యే పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు కొమ్ము క్రిష్ణ, చంద్రపాల్‌రెడ్డి, దేపల్లి కుమార్‌గౌడ్, నవీన్‌గౌడ్, పసుల బుచ్చయ్య, బుగ్గ నర్సింలు, మంకాల శ్రీశైలం, శివ, కావలి క్రిష్ణ, సాలయ్య, సాములయ్య, వీరెందర్, శ్రావణ్, సీతారాములు, శేఖర్, రాజశేఖర్, అంజుమ్‌గౌడ్, రవితేజ, గిరి, రవి, వేణు తదితరులు పాల్గొన్నారు.

### కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



ఎమ్మెల్యే స్వగ్రామం వీర్లపల్లిలో నిర్వహించిన శివపార్వతుల కల్యాణంలో ఎమ్మెల్యే శంకర్ పాల్గొన్నారు. ఆలయంలో పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అప్పారెడ్డిగూడ లింగంమూర్తులస్వామి ఆలయం వద్ద అన్నప్రసాదంలో పాల్గొన్నారు.

## టెలికాం అడ్వైజరీ బోర్డులో ఇద్దరికి చోటు


ఎంపీలు విశ్వేశ్వర్‌రెడ్డి, రాజేందర్‌లతో టెలికాం బోర్డు సభ్యులు పెంటయ్య, వెంకటయ్య

పరిగి, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): పరిగి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఇద్దరు బీజేపీ నాయకులకు టెలికాం అడ్వైజరీ కమిటీ బోర్డులో అవకాశం లభించింది. పరిగికి చెందిన వేముల పెంటయ్య, కులకచర్ల మండలం ఘనాపూర్‌నకు చెందిన వెంకటయ్యగౌడ్‌లను టెలికాం అడ్వైజరీ బోర్డు సభ్యులుగా నియమించారు. నియామకపు పత్రాలు అందుకున్న పెంటయ్య, వెంకటయ్యగౌడ్ గురువారం జరిగిన సమావేశంలో మొదటిసారిగా హాజరయ్యారు. తమకు టెలికాం బోర్డు సభ్యులుగా నియామకానికి సహకరించిన ఎంపీలు కొండా విశేశ్వర్‌రెడ్డి, ఈటల రాజేందర్, పార్టీ జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి, ఓబీసీసెల్ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరప్పలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇళ్ల స్థలాల సమస్యను వెంటనే పరిష్కరించాలి


మాట్లాడుతున్న యాదయ్య

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): రామోజీ ఫిలింసిటీ వద్ద ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పి.యాదయ్య డిమాండ్ చేశారు. గురువారం ఇబ్రహీంపట్నంలోని పాషా నరహరి స్మారక కేంద్రంలో జరిగిన సీపీఎం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. 2007లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం నాగన్‌పల్లి ప్రభుత్వ భూమిలో పేదలకు ఇళ్ల పట్టాలిచ్చి పొజిషన్ చూపలేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల గోడును పట్టించుకోలేదని, ఈ ప్రభుత్వమైనా ఇళ్ల స్థలాలు చూపాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ నాయకులు సామేల్, బుగ్గరాములు, నర్సింహ, గణేష్, లింగస్వామి, ఆనంద్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# తల్లీకొడుకు మృతి కేసులో కోడలు రిమాండ్

బషీరాబాద్, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో తల్లీకొడుకు మృతి చెందిన కేసులో మృతుడి భార్య రేణకను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని బషీరాబాద్ ఎస్సై పి.శంకర్ గురువారం తెలిపారు. ఈ నెల 25న కాశీంపూర్‌లో మాల ఎల్లమ్మ, ఆమె కొడుకు మొగులప్ప ఇంట్లో దూలానికి ఉరేసుకున్న స్థితిలో అనుమానాస్పదంగా మృతిచెందారు. వారి బంధువు నర్సమ్మ పోలీసులకిచ్చన ఫిర్యాదులో తన అన్న మొగులప్ప భార్య రేణుక ప్రవర్తనపై అనుమానం వ్యక్తిం చేసింది. తల్లీకొడుకు మృతికి రెండు రోజుల ముందు రేణుక పోలీసులను ఆశ్రయించి తన భర్త మొగులప్ప జీతం డబ్బులు ఇవ్వడం లేదని ఫిర్యాదు చేసింది. రేణుక ఫిర్యాదుతో అవమానంగా భావించిన తల్లీకొడుకు మనో వేదనతో ఆత్మహత్య చేసుకొని ఉండొచ్చనే అభిప్రాయం మొదట వ్యక్తమైంది. తన భర్త, అత్తలతో రేణుక తరచూ గొడవ పడేదని, వీరిని సరిగా చూసుకోకపోవడంతో వారు పక్క గదిలో వేరుగా నివాసం ఉండేవారని బంధువులు తెలిపారు. రేణుక అత్త ఎల్లమ్మ, భర్త మొగులప్పను వేధించడంతోనే ఆత్మహత్య చేసుకున్నట్టు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. వీరి మృతికి కారణం రేణుకేనంటూ పోలీసు విచారణలో బయటపడటంతో గురువారం ఆమెను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోస్టుమార్టం రిపోర్టు ఆధారంగా మరింత విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఎస్సై వెల్లడించారు.

## ఫిరంగి నాలాపై కబ్జాలను తొలగించాలి



శంషాబాద్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి) : శంషాబాద్‌లోని కాముని చెర్వు పక్కనున్న ఫిరంగి కాలువపై కబ్జాలను అధికారులు వెంటనే తొలగించాలని సీపీఐ నాయకులు నర్రాగిరి, యాదగిరి అన్నారు. శంషాబాద్‌లో గురువారం విలేకరులతో మాట్లాడారు. నాలాపై కబ్జాలను తొలగించాలని ఎన్నో సార్లు ఫిర్యాదు చేసినా అప్పటి ప్రభుత్వాల వత్తిడితో పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ పాలనలో అయినా అధికారులు ఫిరంగి నాలాపై కబ్జాలను వెంటనే గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

## టెన్త్, ఇంటర్ విద్యార్థులు పరీక్షలు బాగా రాయాలి


కస్తూర్బా పాఠశాల విద్యార్థినులతో మాట్లాడుతున్న డీఎస్పీ బాలకృష్ణారెడ్డి

యాలాల, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్షల వొత్తిడికి లోనుకాకుండా బాగా రాయాలని తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి సూచించారు. గురువారం యాలాలలోని కేజీబీవీ పాఠశాలలో పదో తరగతి, ఇంటర్ విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కల్పిస్తూ సూచనలు చేశారు. డీఎస్పీ మాట్లాడుతూ.. పరీక్షల సమయంలో విద్యార్థులు మానసిక వొత్తిడికి గురికావొద్దన్నారు. పరీక్షలంటే భయపడకుండా బాగా చదివి రాయాలన్నారు. కార్యక్రమంలో యాలాల ఎస్సై గిరి, కాలేజీ ప్రిన్సిపాల్ మంగమ్మ, టీచర్లు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## భూమి కాపాడని అధికారులపై చర్యలు తీసుకోవాలి

మేడ్చల్ టౌన్, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని గౌడవెల్లి పరిధిలో సర్వే నంబర్లు 331/1, 2, 352, 364/1, 2, 365/1, 2లోని మొత్తం 29ఎకరాల 24గుంటల కంపోజిట్ ఎవాక్యూ ప్రాపర్టీని తప్పుడు నివేదికలతో ప్రైవేట్ వ్యక్తుల పరంచేసిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల మాజీ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గత 12ఏళ్లుగా తాను ప్రభుత్వ భూమిని కాపాడేందుకు తాను చేసిన సుదీర్ఘ పోరాటంపై స్పందించిన జిల్లా కలెక్టర్ సదరు సర్వే నంబర్లలోని 29 ఎకరాల 24గుంటల భూమి సంబంధించిన క్రయ విక్రయాలను నిలిపి వేస్తు తాజాగా ఆదేశాలు జారీ చేశారన్నారు. కాగా తప్పుడు రికార్డుల ఆధారంగా ఎవాక్యూ భూమిని సొంతం చేసుకున్న వ్యక్తులపై, వారికి సహకరించిన రెవెన్యూ శాఖ అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవటంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమి ప్రైవేట్ పరమైన ఈ అంశంలో మేడ్చల్ తహసీల్దార్ దగ్గర నుంచి ఆర్డీఓ, కలెక్టరేట్ కార్యాలయంలో పలు హోదాల్లో విధులు నిర్వహించిన వారు తప్పుడు నివేదికలు ఇచ్చి ఉన్నతాధికారులకు తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. ఈ భూ కుంభకోణంపై విచారణ చేయించిన కలెక్టర్ సదరు భూముల క్రయ విక్రయాలను నిషేధిత జాబితాలో చేర్చారని తెలిపారు. ఈ వ్యవహారంలో ఉన్నతాధికారులను, ప్రభుత్వాన్ని తప్పుదోవపట్టించేలా నివేదికలు ఇచ్చిన కిందిస్థాయి అధికారులపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు.

## వన దుర్గాభవానీ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



నవాబుపేట, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఏడుపాయల వన దుర్గాభవానీ ఆలయాన్ని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య గురువారం దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆలయ పురోహితులు స్వాగతం పలికి సన్మానించారు. నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## వరి గడ్డికి భారీ డిమాండ్

యాచారం, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): ఎండలు ముదురుతున్న కొద్దీ పచ్చగడ్డి కరువై ఎండుగడ్డికి డిమాండ్ పెరుగుతోంది. గ్రామాల్లో రైతులు హార్వెస్టర్లతో వరి కోస్తుండడంతో వరి గడ్డి భారీ మొత్తంలో చేతికందడం లేదు. హార్వెస్టర్ కోస్తుండగా చేతికందే కొద్ది మొత్తం బేలర్లతో కట్టలు కట్టిస్తున్నా డిమాండ్‌కు సరిపడా లభించడం లేదు. ఎండల్లో పాడిపశువులకు, ఎడ్లు, దున్నపోతులకు మేతగా వరిగడ్డి వేస్తారు. స్థానికంగా అవసరానికి సరిపడా ఎండుగడ్డి లభించకపోవడంతో రైతులు, పశుపోషకులు నాగార్జునసాగర్, హాలియా తదితరప్రాంతాల నుంచి ట్రాక్టర్లలో వరి గడ్డి తెచ్చుకుంటున్నారు. కొన్ని రోజుల క్రితం వరకు యాచారంలో ట్రాక్టర్ లోడ్‌కు రూ.18వేలకు విక్రయించారు. ఇప్పుడు ట్రాక్టర్ లోడ్ గడ్డి రూ.22,500కు చేరింది. వరి గడ్డి రేటు పెరగడంతో కొనలేకపోతున్నామని రైతులు వాపోతున్నారు. పది రోజులు దాటితే వరి గడ్డి ధర మరింత పెరుగుతుందని చెప్పారు. ఈ సారి వర్షాలు ఎక్కువ పడక నేలపై పచ్చిక ఎక్కువ లేదని, దీంతో వరి గడ్డి ధర అమాంతం పెరిగిందన్నారు.


మాల్‌లో తరలిస్తున్న ఎండు గడ్డి



పల్లకీ సేవ నిర్వహిస్తున్న భక్తులు

## కనుల పండువగా శివపార్వతుల పరిణయోత్సవం

తాండూరు రూరల్, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): తాండూరు మండలం అంతారంలో గల ద్వాదశ జ్యోతిర్లింగాల ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు గురువారం సైతం కొనసాగాయి. మూడు రోజులు ఉత్సవాలు జరిగాయి. భూకైలాస్ వ్యవస్థాపకులు వాసుపవార్‌నాయక్, రాష్ట్రపతి అవార్డీ, ఆల్ ఇండియా బంజార సేవా సంస్థ అధ్యక్షుడు శంకర్‌నాయక్ కుటుంబీకులతో శివలింగానికి పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. గురువారం పార్వతీపరమేశ్వరుల కల్యాణం జరిగింది. అనంతరం స్వామివారికి పల్లకి సేవ నిర్వహించారు. పల్లకిసేవలో వీరభద్రఖడ్గాలు, భజన కీర్తనలతో తండా మార్మోగింది. భక్తులు నీటిమార్గం గుండా ద్వాదశ జ్యోతిర్లింగా ప్రతిరూపాలను దర్శించుకున్నారు.



శివపార్వతుల కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న పండితులు



సోమలింగేశ్వరాలయం చుట్టూ బండ్లను తిప్పుతున్న భక్తులు

## అలరించిన ఎడ్లబండ్ల ప్రదక్షిణలు

చౌదరిగూడ,ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): జిల్లేడ్ చౌదరిగూడ మండలం రావిర్యాల సోమలింగేశ్వరస్వామి ఆలయం చుట్టు గురువారం ఎడ్లబండ్ల ప్రదక్షిణలు నిర్వహించారు. పాడిపంటలు బాగుండాలని మొక్కుకున్నారు. రావిర్యాలకు చెందిన గుమ్మి శర్వలింగం జ్ఞాపకార్థం ఆలయం వద్ద అన్నదానం నిర్వహించారు.

## మల్లన్నస్వామి కల్యాణం

షాబాద్, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): మండల పరిధి సాయిరెడ్డిగూడలో మల్లన్నస్వామి కల్యాణాన్ని గురువారం నిర్వహించారు. భాజాభజంత్రీల మధ్య పండితులు కల్యాణాన్ని జరిపించారు. గ్రామస్థులు స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. మహిళలు బోనాలతో నైవేద్యాలు సమర్పించారు. ఆలయం చుట్టూ ఎడ్లబండ్లను తిప్పారు. ఏటా శివరాత్రి నుంచి మూడు రోజులు నిర్వహించే జాతరకు స్థానికులతో పాటు నందిగామ, కొత్తూర్, శంషాబాద్, ఫరూఖ్‌నగర్, మొయినాబాద్, చేవెళ్ల ప్రాంతాల భక్తులు వచ్చి దర్శించుకుంటారు.



మల్లన్నస్వామి కల్యాణాన్ని నిర్వహిస్తున్న పండితులు



బోనాల ఉత్సవంలో మహిళలు

## మల్లప్పగుట్టకు పోటెత్తిన భక్తులు

తలకొండపల్లి, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రమైన చెన్నారం పరిధి మల్లప్పగుట్టపై గల మల్లికార్జునస్వామి ఆలయంలో గురువారం కడవ(బోనాలు) కార్యక్రమాన్ని నిర్వహించారు. గుట్ట ఉదయం నుంచి రాత్రి వరకు జనసంద్రంగా మారింది. చెన్నారం, యెడవల్లి, చుక్కాపూర్, ఖానాపూర్, వితాయపల్లి, మంగళపల్లి, జంగారెడ్డిపల్లి, పడకల్ గ్రామాల నుంచి మహిళలు పసుపు, పట్టు వస్త్రాలు ధరించి బోనాలతో ఆలయానికి చేరుకొని నైవేద్యం సమర్పించారు. ఆలయంలో సత్యనారాయణస్వామి వ్రతాలు, అభిషేకాలు, హోమం నిర్వహించారు. జాతరలో వేలాది సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. మల్లప్పగుట్ట వద్ద ఆమనగల్లు సీఐ ప్రమోద్‌కుమార్, కడ్తాల సీఐ శివప్రసాద్ పర్యవేక్షణలో ఎస్సైలు శ్రీకాంత్, వెంకటేశ్, వరప్రసాద్ బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, నాయకులు కల్లు పెంటారెడ్డి, మ్యాకం పాండయ్య, ఏమిరెడ్డి పాండురంగారెడ్డి, శేఖర్‌రెడ్డి, మల్లారెడ్డి, నారాయణరెడ్డి, దామోదర్‌రెడ్డి, యుగంధర్‌రెడ్డి, రంగారెడ్డి, శివుడు, డి.ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మల్లికార్జున స్వామి ఆలయంలో నాయకులు, భక్తుల పూజలు



సిద్ధేశ్వరాలయంలో శివపార్వతుల కల్యాణాన్ని జరిపిస్తున్న బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి-అర్చన దంపతులు

## నందీశ్వరాలయంలో హోమాలు

నందివనపర్తి నందీశ్వరాలయంలో గురువారం భక్తులు విశేష పూజలు నిర్వహించారు. బీఎన్‌రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్‌రెడ్డి-అర్చన దంపతులు స్వామి వారికి అభిషేకం చేశారు. అనంతరం హోమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారి కల్యాణాన్ని నిర్వహించారు. మాజీ సర్పంచ్ ఉదయశ్రీ-రవీందర్‌రెడ్డి దంపతులు, డీసీసీబీ చైర్మన్ కె.సత్తయ్య ప్రత్యేక పూజలు చేశారు. కాంగ్రెస్ నాయకుడు కొంగళ్ల జోగిరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

యాచారం, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి)





ఇబ్రహీంపట్నం సీహెచ్‌సీలో బీసీజీ టీకాపై జరిగిన అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ అప్పారావు

## బీసీజీ టీకా తప్పక వేయించుకోవాలి

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): భవిష్యత్తులో క్షయ వ్యాధి ప్రబలకుండా బీసీజీ టీకా వేయించుకోవాలని జిల్లా ప్రోగ్రాం అధికారి డా.అప్పారావు సూచించారు. ఈ వ్యాధి నిర్మూలనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నాయని తెలిపారు. గురువారం ఇబ్రహీంపట్నం సీహెచ్‌సీలో బీసీజీ టీకాపై జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. 60 ఏళ్ల పైబడిన వారు, అతిగా మద్యం సేవించేవారు, పొగ తాగేవారు, పోషకాహార లోపం ఉన్నవారు, షుగర్ వ్యాధిగ్రస్తులు, ఇంతకుముందే టీబీ వ్యాధి సోకినవారు బీసీజీ టీకా తప్పనిసరిగా వేయించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ డీహెచ్‌ఎంవో డా.సుధామాధవి, పీఎండీటీ సూపర్‌వైజర్ శ్రీనివాస్, డీపీఎం విల్సన్ తదితరులు పాల్గొన్నారు.



భక్తులతో మాట్లాడుతున్న అనిల్‌కుమార్ జోషి

## 'నిఖిల్ చేతన్'లో చండీహోమం

కందుకూరు, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): మండల పరిధి నిఖిల్‌చేతన్ కేంద్రంలో గురువారం అమావాస్యను పురస్కరించుకొని చండీ హోమాన్ని నిర్వహించారు. ఆశ్రమ గురూజీ అనిల్‌కుమార్ జోషి ఆధ్వర్యంలో ప్రతీ అమావాస్య నాడు నిర్వహించే చండీ హోమానికి తెలుగు రాష్ట్రాలతో పాటు రాజస్థాన్, గుజరాత్, జమ్ముకాశ్మీర్ రాష్ట్రాల భక్తులు హాజరవుతారు. కాగా మూడు రోజులు నిర్వహించే హోమానికి వచ్చే భక్తులకు ఆశ్రమంలో వసతులు కల్పించారు. రోజుకు మూడుసార్లు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. సనాతనధర్మంపై గురూజీ వివరించారు.



శ్రీలక్ష్మీనరసింహస్వామి అఖండజ్యోతి యాత్ర

## ఘట్‌కేసర్‌కు అఖండ జ్యోతియాత్ర

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): నగరంలోని బర్కత్‌పుర నుంచి ప్రారంభమైన శ్రీలక్ష్మీనరసింహ స్వామి 31వ అంఖండ జ్యోతి యాత్ర గురువారం ఘట్‌కేసర్‌కు చేరింది. ఈ యాత్ర పోచారం మున్సిపాలిటీ నారపల్లి, జోడిమెట్ల, అన్నోజిగూడ మీదుగా ఘట్‌కేసర్ చేరింది. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ శివారెడ్డిగూడలో గల శ్రీదండ్లగడ్డ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం వద్ద నాయకులు జ్యోతికి స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఘట్‌కేసర్‌కు చేరిన జ్యోతి యాత్రకు భక్తులు హారతులిచ్చారు. యాత్ర ఘట్‌కేసర్‌లోనే బసచేసి శుక్రవారం ఉదయం తిరిగి ముందుకు వెళ్లనుంది.

# జొన్న సాగుకు జై!

- యాసంగిలో ఆరుతడి పంటగా సాగు
- మరో రెండువారాల్లో చేతికి

పరిగి, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): తగ్గుతున్న భూగర్భ జలమట్టాలతో రైతులు సంప్రదాయ పంటలకు స్వస్తిపలికి ఆరుతడి పంటల సాగుకు మొగ్గుచూపుతున్నారు. ప్రధానంగా వానకాలంలో సాగయ్యే జొన్నపంటను యాసంగిలోనూ సాగుచేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. బోర్ల కింద జొన్నపంటను వేశారు. నీటి కొరతతో ఆరుతడి పంటల్లో భాగంగా జొన్నసాగుకు మక్కువ చూపుతున్నారు. ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా ప్రజలు బియ్యానికి ప్రత్యామ్నాయంగా జొన్నరొట్టె ఆహారాన్ని ఎక్కువగా తీసుకుంటున్నారు. దీంతో మార్కెట్‌లో సన్న బియ్యం కంటే జొన్నల ధరే ఎక్కువ ఉంది. కొత్త రకాల వంగడాలు ఏ సీజన్‌లో వేసినా దిగుబడిలో మార్పులేకపోవడంతో యాసంగిలోనూ జొన్న పంటను సాగు చేస్తున్నామని రైతులు పేర్కొంటున్నారు. మార్కెట్‌లో జొన్నలకు పెరుగుతున్న డిమాండ్‌తో రైతులు ఆ పంటనే ఎక్కువ సాగుచేస్తున్నారు. పైగా వరితో పోలిస్తే ఈ పంటకు నీటి అవసరం తక్కువ. జిల్లాలోని చాలా ప్రాంతాల్లో జొన్నసాగు పెరిగింది. యాసంగిలో 20 మండలాల్లో 7వేలకుపైగా ఎకరాల్లో జొన్న సాగు చేశారని అధికారులు చెబుతున్నారు. బోర్ల కింద సాగైన జొన్న చేలు ఏపుగా పెరిగాయి. నీరున్న చెరువుల కిందా జొన్ననే సాగు చేశారు. జొన్న నీటి తడులు తక్కువైనా తట్టుకుంటుందని రైతులు చెబుతున్నారు. జొన్నచేలు గింజ గట్టిపడే దశలో ఉన్నాయి. రెండు నీటి తడులైతే సరిపోతుందని, 15 నుంచి 20 రోజుల్లో కోతకొస్తుందని రైతులు పేర్కొంటున్నారు.



సుల్తాన్‌పూర్‌లో జొన్న చేను

### వరికి బదులు జొన్న వేశాం



ఈ ఎండకాలం పంటగా నేను జొన్న సాగు చేశాను. చేను బాగానే ఉంది. ఎండలు ఎక్కువైనా కొద్దీ బోర్లలో నీరు తగ్గుతుంది. అందుకే వరికి బదులు జొన్న వేశాం. రెండు వారాలైతే పంట చేతికొస్తుంది. జొన్న సాగుకు ఖర్చులూ తక్కువే. అయితే ఇత్తు గట్టిపడినంక పిట్టల బాధ మాత్రం ఉంటుంది. పొద్దంతా పక్షుల బారినుంచి పంటను రక్షించుకోవాలి.

- లింగం, రైతు, సయ్యద్‌మల్కాపూర్

### బషీరాబాద్‌లో స్వల్పంగా పెరిగిన సాగు విస్తీర్ణం

బషీరాబాద్: మండలంలో యాసంగిలో ఈ ఏడాది తెల్లజొన్న సాగు పెరిగింది. గతంలో ఈ ప్రాంతంలో నాలుగు వేల ఎకరాలకుపైగా విస్తీర్ణంలో తెల్ల జొన్నను సాగు చేసేవారు. ఈ పంట విస్తీర్ణం ఏటేటా తగ్గింది. కాగా గతేడాది యాసంగిలో 594ఎకరాల్లో పంట వేశారు. ఈ ఏడాది స్వల్పంగా పెరిగి 664ఎకరాల్లో వేశారని అధికారులు పేర్కొన్నారు. ఆహారంగా తెల్ల జొన్నలకు డిమాండ్ ఉండటంతో రైతులు మళ్లీ ఈ పంట సాగువైపు మళ్లుతున్నారు. రేగడి భూముల్లో వర్షాధారంగా రైతులు జొన్న సాగు చేస్తారు. పర్వత్‌పల్లి, నీళ్లపల్లి, జలాల్‌పూర్, నవాల్గ, జీవన్గి, మైల్వార్, దామర్‌చెడ్, గొట్టిగఖుర్ధు, కాశీంపూర్, మంతట్టి గ్రామాల్లో ఒకప్పుడు తెల్లజొన్నను ప్రధాన పంటగా సాగు చేసేవారు. తక్కువ పెట్టుబడి, మంచి దిగుబడి, తుక్కువ నీరు, చీడపీడల బెడద లేకపోవడం వంటివి ఈ పంటకు కలిసొచ్చే అంశాలు. ఎకరాకు 8 నుంచి 10 క్వింటాళ్ల వరకు దిగుబడొచ్చేది. అప్పట్లో మార్కెట్లో జొన్నల రేటు తక్కువగా ఉండడంతో రైతులు వరి, కూరగాయలు, పత్తి, కంది వంటి వాణిజ్య పంటల వైపు మొగ్గుచూపగా దీని సాగు విస్తీర్ణం పడిపోయింది. ఇక్కడ పంటకు అడవి పందుల బెడద ఎక్కువవడం కూడా సాగు విస్తీర్ణం పడిపోయేందుకు మరో కారణంగా రైతులు చెబుతారు. ప్రస్తుతం చక్కెర(షుగర్) వ్యాధిగ్రస్తులు ఎక్కువగా తెల్లజొన్నల ఆహారాన్నే తింటుండడంతో తెల్ల జొన్నలకు మార్కెట్లో డిమాండ్ పెరిగింది. ఈ ఏడాది క్వింటాల్ జొన్నలకు రూ.6వేల నుంచి రూ.7వేల వరకు ధర ఉండే అవకాశముందని వ్యాపారులు పేర్కొంటున్నారు.



# కేబుల్ చోరీ.. నలుగురి రిమాండ్

- పరారీలో మరో ముగ్గురు
- రూ.20లక్షలు, 5 సెల్‌ఫోన్లు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన డీసీపీ రాజేశ్

శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): శంషాబాద్ విమానాశ్రయంలో కాపర్ కేబుల్ దొంగలించిన నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. డీసీపీ రాజేశ్ గురువారం అడిషినల్ డీసీపీ, ఏసీపీ కె.శ్రీనివాస్‌రావుతో కలిసి మీడియాకు వివరాలు వెల్లడించారు. ఎయిర్‌పోర్టు ఏరీనాలో కొంత కాలంగా మామిడిపల్లికి చెందిన మహ్మద్ ఖాదర్ ఖాన్, అదిల్ల శ్రీకాంత్, ఉప్పుగూడకు చెందిన కెతావత్ బాషా, ముషీరాబాద్‌కు చెందిన అబ్దుల్ వహీద్, పరారీలో ఉన్న మహ్మద్ హుస్సేన్, ఖుర్షీద్ హుస్సేన్, వహీద్ అలీలు కాపర్ కేబుల్ వైర్లను చోరీ అమ్ముకుంటున్నారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా ఏడుగురితో ముఠాగా ఏర్పడి కేబుల్ చోరీ చేస్తున్నట్టు పోలీసులు నిర్ధారించారు. నిందితులు ఖాదర్ ఖాన్, శ్రీకాంత్, బాషా, అబ్దుల్ వాహీద్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని, హుస్సేన్, ఖుర్షీద్ హుస్సేన్, వహీద్ అలీ పరారీలో ఉన్నారని డీసీపీ తెలిపారు. నిందితుల నుంచి రూ.20లక్షల నగదు, ఐదు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. పరారీలో ఉన్న నిందితులను త్వరలోనే పట్టుకుంటామన్నారు. కేసు ఛేదనలో చాకచక్యంగా వ్యవహరించిన సిబ్బందిని డీసీపీ ఈ సందర్భంగా అభినందించారు. సమావేశంలో సీఐ బాల్‌రాజ్, సిబ్బంది పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ రాజేశ్

# గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం

దోమ, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని సీనియర్ నాయకులు మాలి శివకుమార్‌రెడ్డి, అర్జున్, నర్సింహులు అన్నారు. లింగన్‌పల్లి అనుబంధ గ్రామం ఎల్లారెడ్డిలో గురువారం ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు రూ.4లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు భీమయ్య, బల్ల దస్తయ్య, చిత్ర వెంకట్, హెచ్.దస్తయ్య పాల్గొన్నారు.

చౌడాపూర్: వీరాపూర్‌లో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ఆదేశాలతో కాంగ్రెస్ నాయకులు గురువారం సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎల్పాటి అశోక్‌కుమార్ మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అన్నారు. ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి చొరవతో గ్రామాలు, తండాలు అభివృద్ధి వైపు పరుగులు తీస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



ఎల్లారెడ్డిపల్లిలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న నాయకులు

## హరీశ్‌రావుకు ఆమనగల్లులో స్వాగతం



హరీశ్‌రావుకు స్వాగతం పలుకుతున్న జైపాల్‌యాదవ్, నాయకులు

ఆమనగల్లు, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): శ్రీశైలం ఎడమగట్టు కాలువ(ఎస్ఎల్‌బీసీ) టన్నెల్‌లో చిక్కుకున్న ఇంజినీర్లు, కార్మికుల కుటుంబాలను పరామర్శించి సహాయక చర్యల పరిశీలనకు గురువారం శ్రీశైలం వెళ్తున్న మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావుకు గురువారం కడ్తాల, ఆమనగల్లుల్లో ఘన స్వాగతం పలికారు. హైదరాబాద్ నుంచి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, నాయకులతో కలిసి శ్రీశైలం వెళ్తున్న హరీశ్‌రావు కడ్తాలలో మాజీ జడ్పీటీసీ జర్పుల దశరథ్‌నాయక్ నివాసం వద్ద, ఆమనగల్లులో కొద్ది సేపు ఆగి కార్యకర్తల యోగక్షేమాలు తెలుసుకున్నారు. కడ్తాలలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, మాజీ జడ్పీటీసీ దశరథ్, డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి, నాయకులు ఆనంద్, రామకృష్ణ, సేవ్యానాయక్, ఆమనగల్లులో మాజీ జడ్పీటీసీ అనురాధపత్యానాయక్, బీఆర్‌ఎస్ జిల్లా మైనార్టీ సెల్ నాయకుడు సయ్యద్ ఖలీల్, దోనాదుల కుమార్, సుభాష్, సైదులు గౌడ్, సతీష్‌లు స్వాగతం పలికారు. జైపాల్‌యాదవ్ శ్రీకృష్ణుడి పుస్తకాన్ని హరీశ్‌రావుకు బహూకరించారు. ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజాసమస్యలపై పోరాడాలని హరీశ్‌రావు పార్టీ శ్రేణులకు సూచించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా, మండల నాయకులు శంకర్, మహేశ్, అంజి, తులసీరామ్, లాయక్‌అలీ, శివకుమార్, గణేశ్, రమేశ్‌నాయక్, ఆంజనేయులు పాల్గొన్నారు.

## అవగాహనతోనే హెచ్‌ఐవీ నిర్మూలన

- ఐసీటీసీ కౌన్సిలర్ ప్రతాప్‌రెడ్డి

చేవెళ్ల, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి) : ప్రజల్లో అవగాహనతోనే హెచ్‌ఐవీ నిర్మూలన సాధ్యమవుతుందని ఐసీటీసీ కౌన్సిలర్ ప్రతాప్‌రెడ్డి. సూపర్‌వైజర్ బి.రాములు తెలిపారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలో బాలాజీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి జాతరలో వైఆర్‌జీకే తరఫున హెచ్‌ఐవీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామాల నుంచి వచ్చిన వారికి హెచ్‌ఐవీపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. హెచ్‌ఐవి పరీక్షలు వంద మంది వరకు చేశామన్నారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది అనంతలక్ష్మి, అనిత, సునీత, ఆశ వర్కర్స్, ఏఎన్‌ఎంలు తదితరులు ఉన్నారు.

# వైభవంగా శివపార్వతుల కల్యాణం

- పెద్ద సంఖ్యలో హాజరైన భక్తజనం
- అన్నదాన కార్యక్రమాలు


నందిగామ : బుగ్గోనిగూడలో శివపార్వతుల కల్యాణం


షాద్‌నగర్ రూరల్ : అన్నదానం చేస్తున్న సింగారం శ్రీనివాస్, యాదగిరి నివాస్

నందిగామ, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని బుగ్గోనిగూడలో శివాలయంలో గురువారం శివపార్వతుల కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. పూజారులు వీరేషం, శివుడు ఆధ్వర్యంలో కల్యాణాన్ని కాంగ్రెస్ నాయకుడు బుగ్గ నర్సింలు దంపతులు కమనీయంగా జరిపించారు. చుట్టుపక్కల గ్రామాలైన చేగూర్, బండోనిగూడ, బుగ్గోనిగూడ, ఇతర గ్రామాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు సాలయ్య, శ్రావణ్, రాజు, మల్లేష్, శ్రీశైలం, భాస్కర్, శేఖర్, శ్రీనివాస్, రాజశేఖర్, సురేష్, రవి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### చింతకుంటపల్లి శివమారుతి ఆలయంలో..

కేశంపేట : మండల పరిధిలోని చింతకుంటపల్లి గ్రామం శివ మారుతి దేవాలయంలో బుధవారం రాత్రి శివపార్వతుల కల్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. కల్యాణ తంతును బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి- రమాదేవి, అనెమోని కృష్ణ - ధనరేఖ, నరేష్ - జ్యోతి దంపతతులు నిర్వహించారు. అంతకుముందు శివపార్వతుల ఉత్సవ విగ్రహాలకు మంగళ వాయిద్యాలతో శివమారుతి ఆలయానికి తీసుక వచ్చారు. ఆలయంలో ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసి కల్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోచమోని పార్వతమ్మ జంగయ్య, ఉప సర్పంచ్ పద్మ, బీజేపీ సీనియర్ నాయకుడు పసుల నరసింహ యాదవ్, కర్రెడ్లె నరేందర్ రెడ్డి, గోపాల్ రెడ్డి బీఆర్ఎస్ నాయకుడు రమేష్ యాదవ్, మల్లేష్ యాదవ్ తదితరులుద పాల్గొన్నారు.

### మాడ్గుల స్వయంభూ శివాలయంలో..

ఆమనగల్లు/మాడ్గుల : మాడ్గుల శ్రీ స్వయంభూ శివాలయంలో శివపార్వతుల కల్యాణం బుధవారం రాత్రి కనుల పండువగా నిర్వహించారు. ఆలయ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు సూదిని పద్మారెడ్డి, చైర్మన్ సూదిని మనోహర్ రెడ్డిల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఏర్పాట్లు చేశారు. కల్యాణాన్ని వీక్షించేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. సూదిని పద్మారెడ్డి పారిజాతమ్మ, సూదిని మనోహర్‌రెడ్డి వసుంధరమ్మ దంపతులు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. పీసీసీ కార్యదర్శి సూదిని రాంరెడ్డి, నాయకులు భాస్కర్, కాట్ల యాదయ్య, సురేశ్ గుప్త, శరత్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పాండు గౌడ్, రమేష్, విష్ణు, వెంటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా, బత్తుల హేమ శ్రీనివాస్‌రెడ్డి, అలంపల్లి సురేష్‌ల ఆధ్వర్యంలో రెండు రోజులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆర్కపల్లి, కొల్కులపల్లి, నల్లవారిపల్లి, ఆర్కపల్లి, నాగిళ్ల, నల్లచెర్వు, ఇర్విన్ తదితర గ్రామాల్లో బుధవారం రాత్రి శివపార్వతుల కల్యాణ మహోత్సవం నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.


శంషాబాద్ : కల్యాణం తిలకిస్తున్న భక్తులు

### రామేశ్వరంలో భక్తులకు అన్నదానం

షాద్‌నగర్ రూరల్ : మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం రాత్రి ఉపవాస దీక్షలు విరమించిన భక్తులకు గురువారం పలువురు ఆలయం వద్ద అన్నదానం చేశారు. షాద్‌నగర్‌లోని మాతా టెంట్‌హౌజ్ యజమానులు సింగారం శ్రీనివాస్, యాదగిరి నివాస్ సుమారు 9వందల మంది భక్తులకు అన్నదానం చేయగా.. ఇతర దాతలు కూడా చేశారు. కాగా, రెండో రోజు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.


ఆమనగల్లు : కల్యాణంలో సూదిని పద్మారెడ్డి దంపతులు


తలకొండపల్లి : ఉప్పల వెంకటేష్, జైపాల్‌యాదవ్‌తో కలిసి శివాలయాన్ని ప్రారంభిస్తున్న నాగసాధువులు

### అన్నదానం గొప్పది : ఎమ్మెల్యే యాదయ్య

చేవెళ్ల : అన్నిదానాల్లో అన్నదానం చాలా గొప్పదని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మహా శివ రాత్రి సందర్భంగా గురువారం చేవెళ్ల మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఉత్సవాల సందర్భంగా దేవాలయం ప్రాంగణంలో చేవెళ్ల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుంచం పెంటయ్యగుప్తా, శివకుమార్‌గుప్తా భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేసి నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తుల కోసం ఉచితంగా ప్రతీ ఏడాది అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల నిర్వాహకులైన కుంచం పెంటయ్యగుప్తా, శివకుమార్‌గుప్తాను అభినందించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సున్నపు వసంతం, ఎం. కృష్ణారెడ్డి, ఎం. యాదగిరి, చేవెళ్ల, ముడిమ్యాల్ పీఏసీఎస్ చైర్మన్‌లు దేవర వెంకట్‌రెడ్డి, గోనే ప్రతాప్ రెడ్డి, మాజీ చైర్మన్ దేవర శ్రీధర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, సీపీఐ జిల్లా కార్యకర్త సభ్యులు రామస్వామి, సుధాకర్‌గౌడ్, మాజీ సర్పంచ్‌లు కుంచం పెంటయ్యగుప్తా, వెంకటేశంగుప్తా, బండారు శైలజా ఆగిరెడ్డి, నర్సింలు, ప్రభాకర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్, బీజేపీ అధ్యక్షుడు అనంతరెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, చేవెళ్ల ఏఎంసీ డైరెక్టర్ సత్యనారాయణ, నాయకులు కుంచం శ్రీనివాస్‌గుప్తా, కుంచం నవీన్‌గుప్తా, నరేష్‌గుప్తా, బోజిరెడ్డి, దేవేందర్, ఉరెళ్ల శ్రీనివాస్, చెన్నారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, భక్తులు తదితరులున్నారు.

### సిద్దులగుట్టలో ముగిసిన ఉత్సవాలు

శంషాబాద్ : ప్రసిద్ధి చెందిన శంషాబాద్‌లోని శ్రీ వెండికొండ సిద్దేశ్వరస్వామి (సిద్దులగుట్ట) ఆలయంలో రెండు రోజుల పాటు నిర్వహించిన మహాశివరాత్రి ఉత్సవాలు గురువారం ముగిశాయి. వేడుకలకు జిల్లాలోని వివిధ గ్రామాలతో పాటు హైదరాబాద్-సికింద్రాబాద్ జంటనగరాలకు చెందిన వేలాది మంది భక్తులు హాజరై పూజలు నిర్వహించారు. గర్భగుడిలో సిద్దేశ్వస్వామి శివలింగానికి అభిషేకంతో పాటు భవానీమాత, వీరభద్రస్వామి, వినాయకుడు, కుమారస్వామి, నవగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్యాణ మండపంలో శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా శంషాబాద్‌కు చెందిన లిమ్స్ ఆసుపత్రి వ్యవస్థాపకుడు డాక్టర్ రాంరాజ్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి అస్వస్థతకు గురైన భక్తులకు చికిత్స అందించారు.


కేశంపేట : కల్యాణంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పీవీఆర్, అనెమోని బ్రదర్స్ దంపతులు

### మార్చి 2 నుంచి చరికొండ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు

కడ్తాల్ : మండలంలోని చరికొండ శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయం వార్షిక బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. మార్చి 2నుంచి 7వ తేదీ వరకు కొనసాగే వేడుకల సందర్భంగా ఆలయాన్ని పచ్చటి తోరణాలు, రంగురంగుల విద్యుద్దీపాలతో శోభాయామానంగా అలంకరించారు. బ్రహ్మోత్సవాలకు చరికొండతో పాటు యాచారం, కడ్తాల, ఆమనగల్లు, మాడ్గుల, కందుకూరు, ఇబ్రహీంపట్నం తదితర మండలాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరానున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు, ధర్మకర్త, అర్చకుడు చక్రవర్తి శ్రీనివాసాచార్య ఈ సందర్భంగా తెలిపారు.

### అట్టహాసంగా శివాలయ ప్రారంభోత్సవం

తలకొండపల్లి : మండల కేంద్రంలోని నరసింహ స్వామి గుట్ట వద్ద నూతనంగా నిర్మించిన శివాలయం ప్రారంభోత్సవం బుధవారం రాత్రి అట్టహాసంగా నిర్వహించారు. తలకొండపల్లి మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్‌మంజుల దంపతుల ఆధ్వర్యంలో రూ.2కోట్లతో పాత శివాలయాన్ని సర్వాంగ సుందరంగా పునరుద్ధరించారు. ఆలయ ప్రారంభోత్సవం నేపథ్యంలో శివాలయాన్ని పచ్చటి తోరణాలు, పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. భక్తులకు ఉప్పల వెంకటేశ్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఏర్పాట్లు చేశారు. కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్‌కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. హిమాలయాల నుంచి వచ్చిన నాగసాధువులు ఆలయాన్ని ప్రారంభించారు. అనంతరం శివపార్వతుల కల్యాణం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శృతిలయ కల్చరల్ అకాడమీ నిర్వాహకుడు దార్ల చిత్తరంజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్, నిర్మలశ్రీశైలం గౌడ్, మాజీ జడ్పీటీసీ నర్సింహ, మాజీ మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.


చేవెళ్ల : అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే యాదయ్య తదితరులు

## క్రైం కార్నర్

### బైక్ చోరీ కేసులో ఇద్దరి రిమాండ్

శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): బైక్ దొంగతనం కేసులో ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై నరేందర్ రెడ్డి తెలిపారు. శంషాబాద్ మండలంలోని పాలమాకులకు చెందిన అల్లం జగన్‌మోహన్ ఈనెల 24న సాయంత్రం ఏపీ 28 డీపీ 0802 నెంబరు గల బైక్‌ను తన ఇంటి పక్కన పార్కు చేసి ఇంట్లోకి వెళ్లాడు. కొద్ది సేపటి తర్వాత ఇంటి వచ్చి చూడగా బైక్ కనిపించలేదు. తెలియని వ్యక్తులు బైక్‌ను దొంగిలించారని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు బైక్‌ను దొంగిలించిన షాద్‌నగర్ మండలం చటాన్‌పల్లికి చెందిన సభావత్ దేవ, మహబూబ్‌నగర్‌కు చెందిన మొహ్మద్ సోహేల్‌ను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి బైక్‌ను స్వాధీనం చేసుకొని గురువారం కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి ఆదేశాల మేరకు నిందితులను చంచల్‌గూడ జైలుకు రిమాండ్‌పై తరలించినట్లు ఎస్సై తెలిపారు. గతంలో ఆ నిందితులపై షాద్‌నగర్, కొత్తూర్ పోలీస్‌స్టేషన్‌లలో పలు కేసులు నమోదైనట్లు తెలిపారు.

### అనుమతి లేకుండా ఇసుక తరలింపు.. ట్రాక్టర్ సీజ్

కేశంపేట, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని నిర్దవెల్లి సమీపంలోని వాగునుంచి అక్రమంగా ఇసుక తరలిస్తుండగా ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ నరహరి తెలిపారు. నిర్దవెల్లి పెద్దవాగు నుంచి బుధవారం రాత్రి ఇసుక తరలిస్తున్నారన్న సమాచారంతో వాగు వద్దకు పోలీసులు చేరుకోగా.. ఇసుకను తరలిస్తున్నవారు ట్రాక్టర్‌ను అక్కడే వదిలేసి పారిపోయారని తెలిపారు. ట్రాక్టర్ ఇంజన్‌తో పాటు ట్రాలీని పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చామని తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న కమ్మరి నర్సింహ చారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

### గుడిగంటలు అపహరణ

యాచారం, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని గాండ్లగూడలో గల శివాలయంలో బుధవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు గుడి గంటలు చోరీ చేశారు. ఈమేరకు ఆలయ నిర్వాహకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు యాచారం పోలీసులు తెలిపారు.

### వ్యక్తి అదృశ్యం.. కేసు నమోదు

ఆదిభట్ల, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి మార్కెట్‌కు వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన ఘటన ఆదిభట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. నేపాల్‌కు చెందిన మనోజ్ తారు(29) తన తమ్ముడు సురేష్‌తో కలిసి కొంగరకలాన్‌లోని ఫాక్స్‌కాన్ కంపెనీలో పనికి కుదిరారు. స్థానికంగా కిరాయికుంటూ ఉద్యోగం చేస్తున్నారు. ఈనెల 25న సురేష్ డ్యూటీకి వెళ్లగా.. మనోజ్ రూమ్‌లోనే ఉన్నాడు. సురేష్ మధ్యాహ్నం లంచ్‌కు వచ్చినప్పుడు మనోజ్ మార్కెట్‌కు వెళ్లి వస్తానని తమ్ముడికి చెప్పి వెళ్లాడు. సురేష్ డ్యూటీ ముగించుకొని సాయంత్రం రూమ్‌కు రాగా అన్న రాలేదు. సురేష్ ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ వచ్చింది. ఎంత ఆరా తీసినా ఆచూకీ లభించకపోవడంతో గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దాంతో వారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అట్టహాసంగా బండలాగుడు పోటీలు


పోటీలను ప్రారంభిస్తున్న మాజీ జడ్పీటీసీ విశాలా శ్రవణ్‌రెడ్డి

కేశంపేట, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని అల్వాల గ్రామంలో గురువారం బండలాగుడు పోటీలు నిర్వహించారు. కేశంపేట మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్‌రెడ్డి బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ప్రతీయేటా శివరాత్రికి పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పల్లె ఆనంద్ కుమార్, యెన్నం శ్రీధర్‌రెడ్డి, రాజేందర్, మధు, ఇబ్రహీం, మల్లేష్, నాగేష్, పర్వతాలు, రాములు, భాస్కర్ రెడ్డి, అవ్వారి శేఖర్, రొల్లు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణాలకు దీటుగా పల్లెల అభివృద్ధి


పనులను పరిశీలిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

కడ్తాల్, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో కడ్తాల అభివృద్ధి కి మహర్దశ ఏర్పడిందని, పట్టణాలకు దీటుగా ప్ర భుత్వం పల్లెలను తీర్చి దిద్దుతోందని డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో సీడీఎఫ్ ని ధులు రూ.15లక్షలతో చేపడుతున్న అంతర్గత మురుగు కాల్వ నిర్మాణం పనులను గురువారం స్థానిక నాయకులతో కలిసి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. పనులు త్వరగా పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఎస్సీ కాలనీలలో అంతర్గత మురుగు కాల్వలు, సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.1.30 కోట్లు మంజూరైనట్లు చెప్పారు. భిక్షపతి, మల్లయ్య, లక్ష్మయ్య, జంగయ్య, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 2న జాబ్‌మేళా

ఆమనగల్లు, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆమనగల్లు పట్టణంలో మార్చి 2న మహిళా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం ప్రకటన విడుదల చేశారు. ఆమనగల్లు ఐక్యత ఫౌండేషన్ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నాం 2 గంటల వరకు జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. తుక్కుగూడ సమీపంలోని ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీలలో ఎంపికైన మహిళలకు ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందని రాఘవేందర్ రెడ్డి తెలిపారు. ఎంపికైన వారికి వేతనంతో పాటు బస్సు సౌకర్యం, ఉచిత భోజన వసతి, బీమా, పీఎఫ్ సౌకర్యాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. 18 నుంచి 33 సంవత్సరాల వారు.. 10వ తరగతి ఆపైబడి చదువుకున్న వారు అర్హులని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ప్రజాభీష్టానికనుగుణంగా పథకాల రూపకల్పన

తలకొండపల్లి, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): ప్రజాభీష్టానికనుగుణంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి పథకాలను రూపొందించి అమలు చేస్తుందని మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు డేవిడ్, రేణు రెడ్డిలు అన్నారు. గ్రామాల అభివృద్ధి, పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. మండలంలోని గట్టిప్పలపల్లిలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో రూ.15లక్షలతో చేపట్టే అంతర్గత మురుగు కాల్వలు, సీసీ రోడ్ల పనులను గురువారం స్థానిక నాయకులతో కలిసి వారు ప్రారంభించారు. గ్రామంలోని అన్నివార్డుల్లో దశలవారిగా అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు చంద్రమౌళి, శివకుమార్, శంకర్, రాములు, అంజయ్య, మల్లేశ్, మశ్చందర్, పవన్, రత్నయ్య, శ్రీశైలం, పరమేశ్, కృష్ణయ్య, యాదయ్య, అశోక్, రాజు, తదితరులు పాల్గొన్నారు.


పనులు ప్రారంభిస్తున్న మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు

## ఆర్థిక సాయం అందజేత

కేశంపేట, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): కేశంపేట గ్రామానికి చెందిన భైరమోని నర్సింహ గురువారం ఆకస్మికంగా మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ గుండ్రాతి రమణగౌడ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు. బాధిత కుటుంబానికి రూ. 5వేల ఆర్థిక సాయం అందించారు. అలాగే కేశంపేట మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాలా శ్రవణ్‌రెడ్డి రూ.5వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో పాండుగౌడ్, సురేందర్‌రెడ్డి, గణేష్, రామకృష్ణ, ఆంజనేయులు, మల్లయ్య వెంకటయ్య, అనంతగిరి, శ్రీను, పిట్టల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.


ఆర్థికసాయం అందిస్తున్న నాయకులు



## బాధిత కుటుంబాలకు నాయకుల పరామర్శ

కడ్తాల్, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మనాయక్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బీచ్యనాయక్‌లు అన్నారు. కడ్తాల మండలం సాలార్‌పూర్ గ్రామంలో గురువారం కాంగ్రెస్ నాయకులు పర్యటించారు. అనారోగ్యంతో మృతిచెందిన బీన్యనాయక్ మృతదేహానికి నివాళులర్పించారు. పార్టీ తరఫున రూ.3వేలు ఆర్థిక సాయం అందజేశారు. గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని పరామర్శించారు. స్థానికుల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. జహంగీర్‌అలీ, బాల్‌రాజ్, తదితరులు ఉన్నారు.

## జీపీ కార్మికులకు అండగా ఉంటాం : మల్‌రెడ్డి


కార్మికుల సమస్యలు వింటున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

యాచారం, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): జీపీ కార్మికులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. బుధవారం రాత్రి మండలంలోని గునగల్ గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామపంచాయతీ కార్మికులు జీతాలు ఇప్పించాలని మొర పెట్టుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలను నిత్యం శుభ్రంగా ఉంచుతున్నా నెలల తరబడి వేతనాలు అందక వస్తులుంటున్నామని, మూడు నెలలుగా వేతనాలు అందక ఇబ్బంది పడుతున్నామని గోడు వెల్లబోసుకున్నారు. పూట గడవడానికి అప్పులు చేసే పరిస్థితి దాపురించిందని కార్మికులు ఎమ్మెల్యేకు విన్నవించారు. తమ గోడు అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు. ఈ సందర్భంగా కార్మికులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించి ఇబ్బందులు తీరుస్తానని.. ఎవరూ కూడా ఆందోళన చెందరాదని భరోసా ఇచ్చారు. కార్మికుల ఇబ్బందులను కలెక్టర్, డీపీవోలకు వివరించి ఆదుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇవ్వడంతో కార్మికులు సంతోషం వ్యక్తం చేశారు.

## 'అల్బెండజోల్'.. ఆలస్యమేనా?

(5వ పేజీ తరువాయి)

కారణమని తెలిసింది. వచ్చిన మాత్రలన్నీ తిరిగి రిటర్న్ పంపినట్లు సమాచారం. అయితే మళ్లీ మాత్రల పంపిణీ ఎప్పుడు చేపడతారనే విషయంపై స్పష్టత లేదు.

### 8,60,696 పిల్లలకు మాత్రలు వేయాలని లక్ష్యం

జిల్లా వ్యాప్తంగా అన్ని పీహెచ్‌సీల పరిధిలో ఎంత మంది పిల్లలు ఉన్నారనే వివరాలు సేకరించి అందుకనుగుణంగా అల్బెండజోల్ మాత్రల పంపిణీకి కార్యాచరణ సిద్ధం చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలు, కళాశాలల్లో ఈ ఏడాది 1-19 ఏళ్ల వయసులోపు వారు 8,60,696 మంది ఉన్నట్లు గుర్తించారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే జిల్లాలోని 28 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారుల ఆధ్వర్యంలో 406 మంది ఏఎన్ఎంలు, 1,368 మంది ఆశాలు, సూపర్‌వైజర్లకు, అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. జనవరిలోనే అన్ని గ్రామాల్లోని ఉపకేంద్రాల నుంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అక్కడి నుంచి జిల్లా వైద్యశాఖ కార్యాలయానికి నివేదించారు. మూడేళ్ల నుంచి ఐదేళ్లలోపు వారికి అంగన్‌వాడీ కేంద్రాల్లో మాత్రలు వేయాల్సి ఉంది. 6-15 ఏళ్లలోపు వారికి ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, 16-19 ఏళ్లలోపు వారికి కళాశాలల్లో, ఏడాది నుంచి రెండేళ్లలోపు చిన్నారులకు ఇంటి వద్దే మాత్రలు వేయాలని నిర్ణయించారు. వయసు ఆధారంగా ఎంత మోతాదులో మాత్ర వేయాలని శిక్షణ కల్పించారు. కాగా, మళ్లీ ఎప్పుడు ప్రారంభిస్తారనే దానిపై ఇప్పటివరకు స్పష్టత లేదు.

## అంబేడ్కర్ భవన్‌లోకి.. శంకర్‌పల్లి పోలీస్‌స్టేషన్

శంకర్‌పల్లి, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): శంకర్‌పల్లి పోలీస్‌స్టేషన్‌ను అంబేడ్కర్ భవన్‌లోకి మార్చుతున్నట్లు సీఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. పోలీస్‌స్టేషన్‌కు సంబంధించిన నూతన భవనాన్ని నిర్మిస్తున్నందున తాత్కాలికంగా అంబేడ్కర్ భవన్‌లోకి మార్చుతున్నట్లు ఆయన గురువారం ప్రకటనలో తెలిపారు. తాత్కాలిక పోలీస్ స్టేషన్ భవనాన్ని ప్రారంభించేందుకు నేడు(శుక్రవారం) రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్, నార్సింగి ఏసీపీ రమణగౌడ్‌లు వస్తున్నట్లు వివరించారు. నేటి నుంచి పోలీస్‌స్టేషన్‌కు సంబంధించిన కార్యకలాపాలు అంబేడ్కర్ భవనంలోనే కొనసాగుతాయని, ఫిర్యాదుదారులు ఈవిషయాన్ని గమనించాలని అన్నారు. నూతన భవనం నిర్మించే వరకు పోలీస్ స్టేషన్ అంబేడ్కర్ భవనంలోనే కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## కొనసాగుతున్న రిలే దీక్షలు


దీక్షలో జేఏసీ నాయకులు

తలకొండపల్లి, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యో తి): మండల కేంద్రం ఏర్పాటు కోసం ఎంతటి పోరాటానికైనా వెనుకాడబోమని జేఏ సీ నాయకులు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్‌లో ఆమోదించిన 11 కొత్త మండలాల జాబితాలో గట్టిప్పలపల్లి పేరు లేకపోతే ఆమరణ నిరహార దీక్ష చేపడుతామని హెచ్చరించారు. గట్టిప్పలపల్లిని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరహార దీక్షలు గురువారం 118వ రోజుకు చేరాయి. జేఏసీ నాయకులు, మహిళలు, యువకులు, వివిధ సంఘాల నేతలు పాల్గొన్నారు. దీక్షలకు సంఘీభావంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. జేఏసీ చైర్మన్ అశోక్‌గౌడ్, వైస్ చైర్మన్లు ఆంజనేయులు గౌడ్, శరత్‌చంద్ర, కార్యదర్శి అనిల్, మాజీ సర్పంచ్ జయమ్మవెంకటయ్య, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి తదితరులున్నారు.